● ప్రచార పండుగ

బీఆర్ఎస్‌లో చేరిన నాయకులతో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, నాయకులు

చేతల ప్రభుత్వానికే పట్టంకట్టాలి

● పదేళ్లలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ● బీజేపీ, కాంగ్రెస్ నాయకులను నమ్మవద్దు

● మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ● పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరికలు

సోన్, అక్టోబర్ 26 : తెలంగాణ ఏర్పాటు తర్వాత అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అండగా ఉంటున్నామని, అలాంటి ప్రభుత్వానికే పట్టంకట్టాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కోరారు. నిర్మల్, సోన్ మండలంలోని ఆయా గ్రామాల బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. నిర్మల్‌లోని శాస్త్రినగర్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. పదేళ్లలో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. తెలంగాణ సర్కారు ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వారిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వీ సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో సోన్ మండలం లోకల్ వెల్మల్ గ్రామానికి చెందిన 150 మంది నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే పాక్‌పట్ల గ్రామానికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎలాల ముత్యంరెడ్డి, బీజేపీ మండల కార్యవర్గ సభ్యులు కొప్పెల ముత్యంరెడ్డి గులాబీ గూటికి చేరారు. నిర్మల్ మండలం వెంగ్వాపేట్‌కు చెందిన నాయకులు కూడా పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోన్ జడ్పీటీసీ జీవన్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, బీఆర్ఎస్ సోన్ మండల కన్వీనర్ మోహినుద్దీన్, సర్పంచ్ ఎర్రచల్ గంగారెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ప్రవీణ్, కొప్పుల నర్సయ్య, ఆకుల రమేశ్, సదు గంగన్న, కర్రోల్ల చిన్నయ్య, విజయ్, కొప్పుల కృష్ణ, మాలేపు నితిన్ తదితరులు పాల్గొన్నారు.

నిపానిలో కుమ్రం భీం విగ్రహానికి నివాళి అర్పిస్తున్న అనిల్ జాదవ్, కార్యకర్తలు

కేసీఆర్‌తోనే మరింత ప్రగతి

● అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దేశంలోనే తెలంగాణ టాప్

● బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్

● నిపాని, పిప్పల్‌కోటి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం

బీంపూర్, అక్టోబర్ 26 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, శాశ్వత అభివృద్ధి పనులతో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, ఆయనతోనే మరింత ప్రగతి సాధిస్తుందని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. భీంపూర్ మండలం నిపాని, పిప్పల్‌కోటి గ్రామాల్లో గురువారం డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా పిప్పల్‌కోటిలోని వేంకటేశ్వరస్వామి, దుర్గాదేవి ఆలయాలు, సమారీ బంగ్లాను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు వాడవాడలా ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్ మాట్లాడారు. కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీల మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా ప్రతినిధి, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న తమ గ్రామంలో ఇంటింటా అందుతున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కుమ్రం సుధాకర్, ఎంపీపీ రత్న ప్రభ, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, రైతు బంధు మండల కన్వీనర్ అనిల్, సర్పంచులు కేమ ప్రమీల, కేమ కల్యాణి, మడావి లింబాజీ, బాదర్, పెండెపు కృష్ణయాదవ్, నిమ్మ వేణు, నాయకులు షేక్ అఫోజ్, నారాయణ రెడ్డి, జీ నరేందర్ యాదవ్, ముకుంద సంతోష్, కపిల్, వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కంచుకోట తాంసి

● 28న మంత్రి హరీశ్‌రావు రాక ● బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ ● 500 బైక్‌లతో భారీ బైక్ ర్యాలీ

సమావేశంలో మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

తాంసి, అక్టోబర్ 26 : బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా తాంసి మండలం నిలుస్తున్నదని బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో అనిల్ జాదవ్‌కు మద్దతుగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కప్పర్ల ఎక్స్ రోడ్డు నుంచి ప్రారంభమై జామిడి, తాంసి గ్రామాల మీదుగా సాగింది. ఆయుషా గార్డెన్‌లో ఆడబిడ్డలు మంగళహారతులతో స్వాగతం పలికారు. దాదాపు 500 ద్విచక్రవాహనాలతో ర్యాలీ కొనసాగింది. గ్రామాలు గులాబీ మయమయ్యాయి. అనంతరం ఉండం సమీపంలో గల ఆయుషా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో అనిల్ జాదవ్ పాల్గొన్నారు. వారితోపాటు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జోగు రామన్న, బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ నగేశ్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి హాజరయ్యారు. మహిళలు బతుకమ్మ పాటలపై నృత్యాలు చేశారు. మహిళలతోపాటు ఎమ్మెల్యే జోగు రామన్న, ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ కోలాటాలు ఆడి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. పదివేల ఓట్లు తాంసి మండలం నుంచి కారు గుర్తుకు పడేలా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈనెల మంత్రి హరీశ్‌రావ్ ఆదిలాబాద్ జిల్లాకు రానున్నారని వారి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జోగు రామన్న, మాజీ ఎంపీ గొడం నగేశ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. బోథ్ ఎమ్మెల్యేగా అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాటిపల్లి రాజు, ఎంపీపీ సురకుంటి మంజుల శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, సర్పంచ్‌లు స్వప్న, సదానందం, వెంకన్న, తూర్పుబాయి యశ్వంత్, అండె అశోక్, అలాలి జ్యోతి సర్పింగ్, కుంట సరిత కేశవ్ రెడ్డి, మునేశ్వర్ భరత్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సకల జనుల సంక్షేమమే ధ్యేయం

● ఇంటింటా ఏదో ఒక పథకంతో లబ్ధి

● కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలి

● ముథోల్ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డి

● కుంటాల మండలంలో ప్రచారానికి శ్రీకారం

సూర్యపూర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డిని ఆశీర్వదిస్తున్న మహిళలు

కుంటాల, అక్టోబర్ 26 : సకల జనుల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ముథోల్ ఎమ్మెల్యే, పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు గడ్డిగారి విఠల్ రెడ్డి అన్నారు. కుంటాల మండలంలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ముందుగా మార్గంమధ్యలో ఓలా గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. జెండా ఆవిష్కరించారు. అనంతరం సూర్యాపూర్ గ్రామానికి వెళ్లి, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలను ఓట్లు అడిగారు. ప్రచార వాహనంలో పలు వీధుల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతీ కుటుంబం ఏదో ఒక ప్రభుత్వ పథకం కింద లబ్ధి పొందుతున్నదన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన తమ ప్రభుత్వానికి మరోసారి ఓటు వేయాలని, కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు పెంటవార్ దశరథ్, ఏఎంసీ ఛైర్మన్ మాజీ చైర్మన్ కృష్ణ, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేశ్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ముజగే ప్రవీణ్, పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖదీర్, నర్సాపూర్ పార్టీ మండల కన్వీనర్ పాపెన్ రాజేశ్వర్, జాగ్రత్తి మండల అధ్యక్షుడు బోగ లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్‌షోలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్ రెడ్డి

జాన్సన్ నాయక్ పూజలు

ఖానాపూర్ రూరల్, అక్టోబర్ 26 : ఖానాపూర్ మండలం సూర్జాపూర్ శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామిని వారిని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ దర్శించుకున్నారు. 24 నుంచి కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు తీర్చుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, రామునాయక్, ఆకుల వెంకటగౌడ్, రాజుగంగన్న, పుప్పాల గజేందర్, సుద్దాల మహిపాల్, జంగిలి రాజేందర్, బక్కశెట్టి అశోక్, గాజుల శ్రీనివాస్, రాజన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్జాపూర్‌లో శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్తున్న భూక్యా జాన్సన్ నాయక్

బేలలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

ఆదిలాబాద్ రూరల్ మండలం భీంసరిలో రేవంత్ రెడ్డి ఫ్లెక్సీతో నిరసన తెలుపుతున్న రైతులు

చెన్నూర్‌లో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వాంకిడి : ఉత్తం కుమార్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేస్తున్న జడ్పీటీసీ అజయ్‌కుమార్, నాయకులు

● 'హస్తం' అక్కసు

కర్షక విరోధి.. కాంగ్రెస్

రైతులకు పెట్టుబడి గోస తీర్చే రైతుబంధు ఆపేయాలని ఫిర్యాదు

● సీఈసీకి లేఖరాసిన రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే

● ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం

● అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని రైతన్నల ఆన

ఆదిలాబాద్, అక్టోబర్ 26(నమస్తే తెలంగాణ) : ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో విత్తనాల మొదలుకుని పంట విక్రయించేంత వరకు రైతులు అష్టకష్టాలు పడేవారు. ఎరువుల కోసం అందోళనలు చేసి పోలీసుల లాఠీ దెబ్బలు తినాల్సిన పరిస్థితి ఉండేది. పెట్టుబడికి బ్యాంకుల్లో అప్పులు పుట్టక అధిక వడ్డీలతో బాకీలు తీసుకొచ్చి సాగు చేసేవారు. నకిలీ విత్తనాలతో దగుబడి వచ్చేది కాదు. కరెంటు కోతలకు చేతికి వచ్చిన పంటలు ఎండిపోయేవి. ఆహార్ని శలు కష్టపడి సాగు చేసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే వారు దిక్కులేకపోవడంతో దళారులకు తక్కువ ధరకు విక్రయించి రైతులు నష్టపోయేవారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేండ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాల ఫలితంగా వ్యవసాయం పండుగలా మారింది. ఎరువులు, విత్తనాల పంపిణీ, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, ప్రభుత్వం రంగ సంస్థల ద్వారా పంట కొనుగోళ్లు లాంటివి రైతన్నను రాజుగా మార్చాయి. ఉన్నత చదువులు చదువుకుని ఇతర ప్రాంతాల్లోని కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు తమ సొంత గ్రామాలకు తిరిగొచ్చి వ్యవసాయం చేసుకుంటూ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉంటున్నారు.

కాంగ్రెస్ కుటిల బుద్ధి

తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలను ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ కుటిల బుద్ధిని ప్రదర్శిస్తున్నది. రైతుల ఆదరణ కోల్పోయిన ఆ పార్టీ అన్యదాతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నది. గతంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు 24 గంటల కరెంటు అవసరం లేదని, కేవలం మూడు గంటలు ఇస్తే సరిపోతుందని అన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆందోళన చేపట్టారు. ఇప్పుడు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రైతుబంధు పథకాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ మరోసారి రైతులకు తన అక్కసును ప్రదర్శించింది. ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్ రావ్ ఠాక్రే ఎన్నికల కమిషనర్‌కు లేఖ రాయడంపై జిల్లా రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలం బీంసరి, బేల ఇతర మండలాల్లో కాంగ్రెస్ పార్టీ, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెసకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని అన్నదాతలు అంటున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో..

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావ్ రైతులు, నాయకులతో కలిసి కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే దిష్టి బొమ్మను దహనం చేశారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్‌రెడ్డి, ఎంపీపీ మంత్రి బాపు, జడ్పీటీసీ మోతె తిరుపతి బీఆర్ఎస్ శ్రేణులు, రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. భీమారం మండల కేంద్రంలోని మంచిర్యాల – చెన్నూర్ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెబుకు సరోశ్‌మారెడ్డి నాయకులు, రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ దిష్టి బొమ్మను దహనం చేశారు.

కాంగ్రెస్ నాయకుల తీరు అన్యాయం

భూమిని నమ్ముకుని చేమబోడ్పి పంట సాగు చేసే రైతులకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తున్నది. రైతుబంధును ఆపమని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల అధికారులకు లేఖ రాయడం వారి దుర్బుద్ధికి నిదర్శనం. ఏళ్లుగా పెట్టుబడికి అప్పులు చేస్తున్న రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు పథకం ద్వారా ఏడాదికి రూ.10 వేలు ఇస్తున్నారు. సర్కార్ వ్యవసాయ రంగానికి అమలు చేస్తున్న పథకాల ఫలితంగా రైతులు సంతోషంగా ఉన్నారు. పంటలను కూడా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరలతో కొనుగోలు చేస్తూ ఆదుకుంటున్నది. అప్పుల బాధలు లేకుండా రైతులు రెండు పంటలు సాగు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎవరూ ఎవరూ ఆదరించరు.

- దమ్మల గజానన్ యాదవ్, రైతు, గుజిడి, భీంపూర్ మండలం

కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ

● రైతుబంధును అడ్డుకుంటున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

● మహేశ్వర్‌రెడ్డి రౌడీ రాజకీయాలను సహించేది లేదు

● దసరా ఉత్సవాల్లో ఆయన తీరుపై ప్రజలు అసహ్యించుకుంటున్నారు

● మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

ఈసీకి ఫిర్యాదుతో మరోసారి రుజువైంది..

నిర్మల్, అక్టోబర్ 26(నమస్తే తెలంగాణ) : సీఎం కేసీఆర్ రైతుల మేలు కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుబంధును ఆపాలని ఎన్నికల కమిషన్(ఈసీ)కు ఫిర్యాదు చేయడంతో కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువైందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తున్నదని, తెలంగాణ రైతులు, ప్రజలు వ్యతిరేకించాలని ఆయన కోరారు. గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే యాసంగికి సంబంధించి రైతుబంధు డబ్బులను రైతులకు ఇవ్వద్దంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీలోని ఈసీకి ఫిర్యాదు చేయడం శోచనీయమన్నారు. దీంతో రైతాంగంపై కాంగ్రెస్ కపట ప్రేమ బట్టబయలైందన్నారు. రైతాంగానికి నష్టం చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిస్తారు. రైతుబంధుపై అన్నదాతలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఎప్పటిలాగే ప్రభుత్వం యాసంగి పంట సాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తుందన్నారు. రైతులకు పంట పెట్టుబడికి ఉపయోగపడే రైతుబంధును కాంగ్రెస్ పార్టీ ఆపాలని చూడడం సరైంది కాదన్నారు.

రౌడీ రాజకీయాలను సహించం

బీజేపీ అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి రౌడీ, గూండా రాజకీయాలను చేయాలని చూస్తే నియోజకవర్గ ప్రజలు తన్ని తరిమేస్తారని మంత్రి హెచ్చరించారు. ఇటీవల నిర్మల్ లోని బంగర్‌పేట మహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ దశమి ఉత్సవాలు ఘనంగా జరిగాయన్నారు. వేలాదిగా అమ్మవారి భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకొని, రావణ దహనాన్ని వీక్షించారని తెలిపారు. యేటా ఆనవాయితీ ప్రకారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరుగుతున్న సంగతి మనందరికీ తెలిసిందేనన్నారు. అయితే ప్రశాంత వాతావరణంలో దసరా వేడుకలు జరుగుతున్న సమయంలో మహేశ్వర్‌రెడ్డితోపాటు, కొంతమంది ఆయన అనుచరులు అక్కడికి చేరుకొని ఏ విధంగా అల్లరి చేశారో ప్రజలు స్వయంగా చూశారన్నారు. పూజల కోసం అక్కడికి వచ్చిన దేవరకోట ఆలయ ఈవో రవికిషన్‌పై దాడికి యత్నించి ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారని మండిపడ్డారు. వీహెచ్‌పీ నాయకులు సభావేదిక నుంచి మాట్లాడుతూ.. ఇక్కడ గొడవ చేయడం మంచి పద్ధతి కాదంటూ వారించినప్పటికీ వినకుండా మహేశ్వర్‌రెడ్డి తన రౌడీయిజాన్ని చూపే ప్రయత్నం చేశారన్నారు. ఆయన ప్రవర్తించిన తీరుపై ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. పండుగలను కూడా రాజకీయ వేదికగా ఉపయోగించుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి గూండాయిజాన్ని సహించమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నామినేషన్ల ప్రక్రియ ఇంకా ప్రారంభం కూడా కాలేదని, ఇప్పుడే ఇలా వ్యవహరిస్తే.. రానున్న రోజుల్లో ఇంకేం చేస్తారో అని మహేశ్వర్‌రెడ్డి తీరుపై ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇలాంటి గూండాలను ప్రజలు ఓ కంట కనిపెట్టి, రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కోరారు. ఏది ఏమైనా బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలే మాకు శ్రీరామ రక్ష అని, వాటిని ప్రజలకు వివరిస్తామన్నారు. అలాగే మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అడుగుతామని మంత్రి స్పష్టం చేశారు. సీనియర్ నాయకుడు వల్లకొండ సత్యనారాయణగౌడ్, అప్పాల గణేశ్, మారు గొండ రాము, సుబాష్‌రావు, పాకాల రాంచందర్ పాల్గొన్నారు.